

జాతీయభావాన్ని పెంపొందించుకోవాలి

- మెదక్ ఎంపీ రఘునందన్‌రావు
- సిద్దిపేట పట్టణంలో తిరంగా ర్యాలీ
- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు

సిద్దిపేట క్రైం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజల్లో జాతీయ భావం పెంపొందించాలని, ఆగస్టు 15న ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో పట్టణాల్లో, మండల కేంద్రాల్లో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగానే సిద్దిపేట పట్టణంలోనూ నిర్వహించినట్లు తెలిపారు. అన్నిపార్టీలతో, కుల, మత, వర్గ బేధం లేకుండా లేకుండా బావిభారత పౌరులైన చిన్నారులకు జాతీయ జెండా ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. సిద్దిపేట బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన తిరంగా ర్యాలీ విక్టరీ టాకీస్ చౌరస్తా, సావర్కర్ చౌరస్తా, వేంకటేశ్వర ఆలయం శివాజీ చౌరస్తా, గాం ధీ చౌక్ గుండా సుభాష్ రోడ్డు నుంచి పాత బస్టాండ్ అం బేడ్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. కార్యక్రమంలో పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సౌర విద్యుత్ వైపు
అడుగులు

- ప్రభుత్వ కార్యాలయాలకు తీరనున్న విద్యుత్ భారం!
- ఆర్థిక కష్టాలకు చెక్ పెట్టే యోచనలో ప్రభుత్వం
- గ్రామాల్లో నేటితో సర్వే పూర్తి

దుబ్బాక, ఆగస్టు 13: రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ఇతర ప్రభుత్వ భవనాల్లో సౌర విద్యుత్‌ను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. అందులో భాగంగా జిల్లాలో ప్రారంభమైన సర్వే నేటితో ముగియనుంది. అన్నిశాఖల అధికారులు తమ పరిధిలోని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, ఇతర కార్యాలయాల్లో సౌర విద్యుత్ ప్యానెళ్లను ఏర్పాటు చేయడానికి అనువైన ప్రదేశాలను గుర్తించారు. ఈ వివరాలను ఈనెల 14వ తేదీలోగా జిల్లా కలెక్టర్‌కు సమర్పించాలని సూచించారు. కలెక్టర్ ఈ ప్రతిపాదనలను 16న రాష్ట్ర ప్రభుత్వానికి పంపనున్నారు.

రూ. 58.23 కోట్ల బకాయి

జిల్లాలో ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల నుంచి విద్యుత్ శాఖకు రూ. 58.23 కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ప్రతినెలా సుమారు రూ.3.31కోట్ల విలువైన విద్యుత్‌ను ప్రభుత్వ కార్యాలయాలు వినియోగిస్తున్నాయి. ఈ బకాయిల వల్ల విద్యుత్ డిస్కంలు తీవ్రమైన ఆర్థిక కష్టాలను ఎదుర్కొంటున్నాయి. సాంఘిక సంక్షేమ శాఖ, బీసీ సంక్షేమ శాఖలు మాత్రం బిల్లులు సకాలంలో చెల్లించడమే కాకుండా, కొన్ని సందర్భాల్లో అదనంగా కూడా చెల్లించాయి. ప్రధానంగా పంచాయతీ రాజ్ శాఖ రూ.41.19 కోట్లు, మున్సిపల్‌శాఖ రూ.10.74 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉంది. గ్రామ పంచాయతీలకు నిధులు సకాలంలో అందకపోవడం, పన్నుల వసూళ్లు సరిగా లేకపోవడం వల్ల ఈ బిల్లులు పేరుకుపోతున్నాయ ని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకే కాకుండా, వీధిదీపాలకు, గ్రామాల్లోని తాగునీటి మోటార్లకు కూడా సౌర విద్యుత్‌ను వాడాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ చర్యల ద్వారా త్వరలోనే ప్రభుత్వ కార్యాలయాలు సౌర వెలుగులతో నిండిపోనున్నాయి. ఇది ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, పర్యావరణహితమైన మార్గాన్ని చూపుతుంది.

వాన..వరద

- అర్ధరాత్రి తర్వాత జోరు వాన
- చిన్నకోడూరులో గరిష్ఠంగా 119.8 మి.మీ వర్షపాతం
- చెరువులకు జలకళ
- పొంగిపొర్లుతున్న వాగులు



మానవత్వం చాటుకున్న
మహిళా ఎస్ఐ

బెజ్జంకి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి మోరే లత తన చెల్లెలి కొడుకును తీసుకుని హైదరాబాద్‌లోని తన తమ్ముడి వద్దకు వెళ్లింది. తిరిగి మంగళవారం అర్ధరాత్రి బెజ్జంకి క్రాస్‌రోడ్డు వద్ద చిన్నబాబు, కుటుంబసభ్యులతో బస్సు దిగింది. రవాణా సదుపాయం లేకపోవడంతో వర్షంలో చిక్కుకున్నారు. విధుల్లో భాగంగా సిబ్బందితో నైట్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్ఐ సౌజన్య వారిని గమనించి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ వాహనంలో తీసుకెళ్లి ఇంటి వద్ద దింపారు. కుటుంబ సభ్యులు ఎస్ఐ సౌజన్యకు కృతజ్ఞతలు తెలిపారు.


కోహెడ మండలంలో మత్తడి పారుతున్న సింగరాయ ప్రాజెక్టు

సిద్దిపేట/చిన్నకోడూరు/చేర్యాల/మద్దూరు/కోహెడ/నంగునూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో చెరువులు, చెక్‌డ్యాంలు పొంగిపొర్లుతున్నాయి. జిల్లాలో గరిష్ఠంగా 119.8 మి.మీ వర్షపాతం నమోదైంది. బెజ్జంకి మండల కేంద్రానికి, బెజ్జంకి క్రాసింగ్ రహదారి నుంచి వెళ్లే ప్రధాన రహదారి ఈదులవాగు వద్ద వరద నీరు రోడ్డుపై ప్రవహించింది. మద్దూరు, దూళిమిట్ట మండలంలో చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. లింగాపూర్‌లో వీరరాఘవ కుంట నిండడంతో పాటు చెక్‌డ్యాం, లద్నూరులోని ఎల్లమ్మ చెరువు మత్తడి దుంకుతుంది. పల్లెం చెరువు, లక్కపల్లిలోని అమ్మకుంట, దుప్పలకుంటతో పాటు ధర్మారంలోని పెద్ద చెరువు నిండుకుండలా మారింది. చేర్యాలలో బుధవారం తెల్లవారుజామున ఏకధాటిగా వర్షం కురిసింది. పట్టణ శివారులోని ఓక్లే పాఠశాల ఆవరణ జలమయమైంది. విద్యార్థులు, తల్లిదండ్రులు నానాతంటాలు పడ్డారు. తాడూరు శివారులోని వాగు రోడ్డుమీదుగా ఉధృతంగా ప్రవహించడంతో వాహనాదారులు ఇబ్బందులు పడ్డారు. .

అధికారులు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హైమావతి సూచించారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి చిన్నకోడూరు

మిగతా 8వ పేజీలో

వర్షపాతం వివరాలు

మండలం	మి.మీ
చిన్నకోడూరు	119.8
బెజ్జంకి	73.0
హుస్నాబాద్	69.1
కొండపాక	61.3
చేర్యాల	57.2
అక్కన్నపేట	55.4
సిద్దిపేట అర్బన్	52.3
కోహెడ	50.7
సిద్దిపేట రూరల్	50.4
కొమురవెల్లి	48.8
నారాయణరావుపేట	48.7
ధూళిమిట్ట	45.9
జగదేవ్‌పూర్	38.6
మద్దూర్	36.0
కుకునూర్‌పల్లి	30.6
నంగునూర్	29.3
తొగుట	27.7
దుబ్బాక	24.9
అక్బర్‌పేట భూంపల్లి	24.3
మిరుదొడ్డి	24.2
మర్కూక్	22.8
వర్గల్	20.3
దౌల్తాబాద్	17.6
గజ్వేల్	16.7
ములుగు	14.9
రాయపోల్	9.8


చేర్యాలలో వరదనీటిలో నడుచుకుంటూ ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు, మహిళ


చిన్నకోడూరు: పెద్దకోడూర్ శివారులో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి అండర్‌పాస్‌లో నిలిచిన వర్షం నీరు


చిన్నకోడూరు మండలం చౌడారం శివారులో వంతెనను పరిశీలిస్తున్న కలెక్టర్ హైమావతి

డ్రగ్స్ వద్దు.. జీవితం ముద్దు

- యువత మాదక ద్రవ్యాల వ్యతిరేక సైనికులుగా తయారవ్వాలి: మంత్రి పొన్నం



హుస్నాబాద్‌లో మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి

హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): యువత మాదక ద్రవ్యాల వ్యతిరేక సైనికులుగా మారాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. డ్రగ్స్ వద్దు, జీవితం ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని కోరారు. బుధవారం హుస్నాబాద్‌లో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. డ్రగ్స్ కొద్దిసేపు సంతోషాన్ని ఇచ్చినా జీవితాన్ని నాశనం చేస్తుందని హెచ్చరించారు. పాశ్చాత్య దేశాలను పీడిస్తున్న డ్రగ్స్ మన దేశంలోకి రాకుండా చూడాలని అన్నారు. కార్యక్రమంలో సీపీ అనురాధ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఆర్డీవో రామ్మూర్తి, ఏసీపీ సదానందం, అధికారులు పాల్గొన్నారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

డ్రగ్స్‌రహిత సమాజం మన అందరి బాధ్యత అని సీపీ అనురాధ అన్నారు. నాషా ముక్త భారత్ అబియాన్‌లో భాగంగా బుధవారం కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1908 డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్‌రూమ్ నంబర్ 8712667100కు తెలియజేయాలని సూచించారు.

వేడుకలకు ఇబ్బందులు
కలగకూడదు

- సీపీ అనురాధ
- స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన



సిద్దిపేట క్రైం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం కోసం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను బుధవారం పోలీస్ కమిషనర్ అనురాధ పరిశీలించారు. రాబోయే రెండు రోజులు వర్షాలు ఉన్నందున వేడుకలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ అధికారులతో కలిసి ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు ధరణి కుమార్, పూర్ణచందర్, రాజేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వాల వైఫల్యం వల్లే యూరియా కొరత

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం


రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పంటలకు అవసరమైన ఎరువులు, యూరియాను రైతులకు అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో యూరియా కోసం క్యూలో నిల్చున్న రైతులతో మాట్లాడారు. ఉదయం 5 గంటల నుంచి ఇక్కడే ఉన్నామని, ఒక ఆధార్ కార్డుకు ఒక బస్తా మాత్రమే ఇస్తున్నారని, ఆధార్, ఓటీపీ అంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు హరీశ్‌రావుతో తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ఇబ్బందులు లేవని, అప్పుడు నీళ్లు ఇచ్చారని, ఇప్పుడు ఈ ప్రభుత్వం యూరియా ఇవ్వడం లేదని రైతు భాగ్యమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఆలయాల్లో దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని ఆమె చెప్పడంతో, ఇది రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిన్నచూపుకు నిదర్శనమని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస పని మీద లేదని ఆయన సొంత పార్టీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి విమర్శించడం సిగ్గుచేటన్నారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని, నానో యూరియా వాడాలని చెప్పడం వల్ల రైతులపై రూ. 500 అదనపు భారం పడుతుందని, ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకోవడానికే కృత్రిమ ఎరువులను సృష్టిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ఎన్నికల కారణంగా బీహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. వెంటనే ఓటీపీ, ఒక బస్తా విధానాన్ని తొలగించి, రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సిద్దిపేట రూరల్ మండలం బచ్చాయిపల్లిలో ఇటీవల మరణించిన దుర్గం మహేందర్ కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పరామర్శించారు.

ఆటాడుకుందాం..రా..!

- ఈ నెలలోనే ఎస్టీఎఫ్ క్రీడలు
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు పోటీలు

7

రేవంత్ సర్కార్‌తో తాడో పేడో తేల్చుకుందాం

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

7

ప్రమాదారి

- అధ్వానంగా చేర్యాల-నంగునూరు రోడ్డు
- అంగడిబజారు చౌరస్తా నుంచి పెద్దమ్మగడ్డ వరకు గుంతలమయం

జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ లాభాల బాట

- భవిష్యత్‌లో సెలక్షన్ గ్రేడ్ స్థాయికి చేరే అవకాశం
- కొత్త దుకాణాల నిర్మాణంతో మరింత ఆదాయం



వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

జహీరాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) నాలుగు దశాబ్దాల క్రితం మూడు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ లాభాల బాటలో పయనిస్తోంది. ఒకప్పుడు సాధారణ మార్కెట్‌గా ఉండగా, ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్ స్థాయికి చేరింది. త్వరలో సెలక్షన్ గ్రేడ్ స్థాయికి చేరుకునే అవకాశం ఉంది. జహీరాబాద్ అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉండటంతో మార్కెట్‌కు వివిధరకాల ధాన్యం అధికంగా వస్తోంది. వ్యాపారుల రోజువారీ లావాదేవీలపై 1 శాతం వసూలు చేస్తారు. గంజ్ ద్వారా రూ.83.55 లక్షలు, సరుకుల దిగుమతి ద్వారా రూ.2.92 కోట్లు, చెక్‌పోస్ట్ ద్వారా రూ.5.45 లక్షలు, పశువుల మార్కెట్ ద్వారా రూ.31.85 లక్షలు, పండ్ల మార్కెట్ ద్వారా రూ.40 వేలకు పైగా ఆదాయం వస్తుంది. ప్రస్తుతం మార్కెట్ యార్డులో ఉన్న పాత గోదాంను తొలగించి, రూ.3.35 కోట్లతో 24 కొత్త దుకాణాలు నిర్మించాలని ప్రతిపాదనలు పంపారు. ఈ నిర్మాణాలు పూర్తయితే మార్కెట్‌కు ఆదాయం పెరగనున్నది.

మార్కెట్ ఆదాయం

2020-21లో	రూ.1.30 కోట్లు
2021-22లో	రూ.2.19 కోట్లు
2022-23లో	రూ.2 కోట్లు
2023-24లో	రూ.5.13 కోట్లు
2024-25లో	రూ.3.28 కోట్లు

అభివృద్ధికి ప్రత్యేక కృషి



మార్కెట్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. అదనపు ఆదాయ వనరులపై దృష్టి సారించాం. మార్కెట్‌లో సిబ్బంది కొరత ఉంది. గోదాంను తొలగించి దుకాణాలు నిర్మిస్తే ఆదాయం పెరగనున్నది. మార్కెట్ పరిధిలో 54 మంది కమిషన్ ఏజెంట్లు, 55 మంది ట్రేడర్స్ ఉన్నారు. ఎక్కువ మొత్తంలో ధాన్యం వస్తుండటంతో ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

- చంద్రశేఖర్, మార్కెట్ ప్రత్యేక కార్యదర్శి

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొల్చారం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : కొల్చారం, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ సత్యకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితం ఒకటి, ఆంగ్లం ఒకటి, రసాయనశాస్త్రంలో ఒక పోస్టు ఖాళీ ఉన్నదని చెప్పారు. అర్హులైన మహిళా అభ్యర్థులు బీఈడీతో పాటు సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసి ఉండాలన్నారు. ఈనెల 20వ తేదీ బుధవారం వరకు సంబంధిత పత్రాలతో కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

ఉపాధ్యాయుల మధ్య మాటల యుద్ధం

- ఆదర్శ పాఠశాల విద్యార్థుల కోసమేనా ఆర్టీసీ బస్సు
- కళాశాల విద్యార్థులను ఎందుకు తీసుకెళ్లరని ధర్నా
- పోలీసుల జోక్యంతో విరమించిన విద్యార్థులు


బస్సు ఎదుట ధర్నా ఆందోళన చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

చేగుంట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు కండక్టర్, డ్రైవర్ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఆదర్శ పాఠశాల విద్యార్థులను మాత్రమే బస్సులో తీసుకెళ్తూ.. ప్రభుత్వ కళాశాల విద్యార్థులను తీసుకెళ్లడం లేదని నిరసిస్తూ కళాశాల విద్యార్థులు బస్సు ఎదుట ఆందోళనకు దిగారు. ప్రభుత్వ కళాశాలలో చదివేవారు విద్యార్థులు కారా.. ఆర్టీసీ డీఎం రావాలంటూ నినాదాలు చేస్తూ గంటన్నరపాటు ధర్నాకు దిగారు. ఈ ఘటన మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల, ఆదర్శ పాఠశాల వెళ్లే రహదారిపై బుధవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే... చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆదర్శ పాఠశాల సంబందించిన సుమారు 800 మంది విద్యార్థులు రోజూ వివిధ గ్రామాల నుంచి వస్తుంటారు. కళాశాల విద్యార్థులు ఉదయం ఆర్టీసీ బస్సులో వస్తున్నా.. సాయంత్రం తీసుకెళ్లడం లేదని వాపోతున్నారు. ఆదర్శ పాఠశాల గేట్ లోపల ఆర్టీసీ బస్సు ఆపుతున్నారు. అక్కడికి వెళ్తే ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని కళాశాల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదర్శ పాఠశాల విద్యార్థులను ఎక్కించుకుని వెళ్తున్న బస్సును వెంబడించినా డ్రైవర్ కానీ, కండక్టర్ కానీ బస్సును ఆపడం లేదన్నారు. ఈ విషయం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి తమ విద్యార్థులను బస్సులో ఎందుకు తీసుకెళ్లడం లేదని నిలదీశారు. ఆర్టీసీ బస్సును ఆదర్శ పాఠశాల గేటు లోపల ఆపడం వల్ల తమ కళాశాల విద్యార్థులు అక్కడికి వెళ్తే ఎందుకు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ప్రశ్నించారు. దీంతో ఆదర్శ పాఠశాల, కాలేజీ ఉపాధ్యాయుల మధ్య మాటమాటా పెరిగి ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న చేగుంట ఎస్‌ఐ చైతన్యకుమార్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థులను, ఉపాధ్యాయులను సముదాయించారు. ఆర్టీసీ బస్సు అందరిదని, విద్యార్థులందరినీ తీసుకెళ్లాలని డ్రైవర్‌కు సూచించారు. దీంతో విద్యార్థులు ధర్నా విరమించారు.


వాగ్వాదం చేసుకుంటున్న ప్రభుత్వ కళాశాల, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు

బస్సులో పరిచయం పెంచుకుని..

● మహిళపై దాడి చేసి.. బంగారు నగలు అపహరణ

నర్సాపూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సులో పక్కనే కూర్చున్న మహిళతో పరిచయం పెంచుకున్న ఓ వ్యక్తి.. బస్సు దిగిన తర్వాత ఆమెను అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి దాడి చేసి, నగలు దోచుకున్న ఉదంతం ఉది. నర్సాపూర్ అటవీ ప్రాంతంలో బుధవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన వివరాలు ఎస్సై లింగం కథనం ప్రకారం.. మెదక్ నియోజకవర్గంలోని జానకంపల్లితండాకు చెందిన బిక్కి అనే మహిళ హైదరాబాద్ శివారులోని సురారంలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లేందుకు మెదక్‌లో బుధవారం సాయంత్రం బస్సు ఎక్కింది. ఆమె సీటు పక్కన కూర్చున్న వ్యక్తి ఆమెతో పరిచయం పెంచుకున్నాడు. మాయమాటలు చెప్పి ఆమెను నర్సాపూర్‌లో బస్సు దింపాడు. అక్కడ మద్యంతో పాటు తినడానికి అవసరమైన పదార్థాలు తీసుకుని ఇద్దరూ నర్సాపూర్ సమీపంలోని అటవీ ప్రాంతానికి ఆటోలో వెళ్లారు. మద్యం తాగి.. తెచ్చుకున్న పదార్థాలు తిన్న తర్వాత అతను 'నీ దగ్గర ఉన్న డబ్బులు, నగలు ఇచ్చేయ్' అని బెదించాడు. ఆమె ఇవ్వకపోవడంతో పక్కనే ఉన్న రాయితో తలపై కొట్టి, ఆమె ఒంటిపై ఉన్న తులం బంగారు కమ్మలు తీసుకుని పరారయ్యాడు. రోడ్డు వరకు వచ్చిన ఆమెను చూసి కొందరు పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు వెళ్లి ఆమెను నర్సాపూర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రివాల్వర్ మిస్ ఫైర్ ఘటనపై డీఎస్పీ విచారణ

జోగిపేట రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : జోగిపేట సర్కిల్ కార్యాలయంలో సీఐ అనిల్‌కుమార్ రివాల్వర్ మిస్ ఫైర్ ఘటనపై డీఎస్పీ సత్తయ్యగౌడ్ విచారణ చేపట్టారు. బుధవారం జోగిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని సర్కిల్ కార్యాలయంలో సీఐ అనిల్‌కుమార్‌తో పాటు సిబ్బందిని జరిగిన ఘటనపై ఆరాతీశారు. విచారణ అనంతరం పూర్తి నివేదికను ఎస్పీ పరితోష్ పంకజ్‌కు అందజేస్తానని డీఎస్పీ తెలిపారు.

నీటి పారుదలశాఖ ఎస్‌ఈగా పోచమ్మలు

సంగారెడ్డిటౌన్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా నీటి పారుదల శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్‌గా పోచమ్మలు బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. భువనగిరి జిల్లా ఇరిగేషన్ శాఖ ఇఇగా పనిచేసిన పోచమ్మలు పదోన్నతిపై సంగారెడ్డి జిల్లా ఇరిగేషన్ ఎస్‌ఈగా బదిలీపై వచ్చారు.

పెన్షన్ల పెంపుపై రేవంత్ సర్కార్‌తో తాడో పేడో తేల్చుకుందాం..

- సెప్టెంబరులోపు హామీ నిలబెట్టుకోకపోతే గద్దెదిగే రోజులు దగ్గర పడ్డట్లే..
- ప్రశ్నించే ప్రతిపక్షం రాష్ట్రంలో లేదు..
- కేసీఆర్ అసెంబ్లీకి రాడు.. ప్రజల్లో తిరగడు..
- చేయూత పెన్షన్ల పెంచే డబ్బును భూస్వాములకు కట్టబెట్టారు
- రేవంత్‌రెడ్డి, కేసీఆర్ కంటే చంద్రబాబు వంద రెట్లు బెటర్
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ



సమావేశంలో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ

హుస్నాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పెన్షన్ల పెంపు కోసం రేవంత్‌రెడ్డి సర్కార్‌తో తాడో పేడో తేల్చుకుందామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. అందు కోసమే సెప్టెంబర్ మూడవ తేదీన హైదరాబాద్‌లో సభ పెట్టామని వెల్లడించారు. బుధవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గ దివ్యాంగుల, చేయూత పెన్షన్‌దారుల మహాగర్జన సభ సన్నాహక సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరిస్తున్నానని, సెప్టెంబరులోపు పెన్షన్లు పెంచుతామన్న మాటకు కట్టుబడి ఉండకపోతే కచ్చితంగా మీ ప్రభుత్వం గద్దె దిగే రోజులు దగ్గర పడ్డాయనేది గుర్తుంచుకోవాలన్నారు. దివ్యాంగులకు, వృద్ధులకు ఎవరు లేరనేది భావించవద్దని, వీరు సంఘటితమైతే హైదరాబాద్ నగరం దిగ్బంధం అవుతుందని, అది మీరు చూడబోతారని, ఆ పరిస్థితిని కోరి తెచ్చుకోవద్దని సూచించారు. రాష్ట్రంలో ప్రశ్నించే ప్రతిపక్షం లేదని, ప్రతిపక్ష నాయకుడైన కేసీఆర్ అసెంబ్లీకి రాడు, ప్రజల్లోకి వెళ్లడని ఆరోపించారు. అందుకే 50 లక్షల పెన్షన్‌దారుల కోసం ఎమ్మార్పీఎస్ రోడ్డుపైకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాగానే వికలాంగులకు రూ.6 వేలు, అసరా పెన్షన్లు రూ. 4 వేలు పెంచితే 20 నెలల కాలంలో ఒక్కొక్కరు రూ.40 వేలు వచ్చేవని, కాని వీరికి చెందిన రూ.20 వేల కోట్ల డబ్బును రుణమాఫీ పేరుతో భూస్వాములకు కట్టబెట్టారని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ కంటే ఆంధ్రప్రదేశ్ సీఎం వంద రెట్లు బెటర్ అని, ఆయన హామీ ఇచ్చిన నాటి నుంచి పెంచిన డబ్బును పెన్షన్‌దారులకు అందించారన్నారు. ఈ సమావేశంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెండెల సమ్మయ్య, జిల్లా కో ఆర్డినేటర్ చిట్టెల సంపత్, రాజేశ్వరి, శంకర్, నియోజకవర్గ అధ్యక్షుడు మేడబోయిన వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి కాయిత నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాందాపూర్ అటవీ ప్రాంతంలో ఆదిమానవుడి ఆనవాళ్లు

- దాని సమీపంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు
- ఆలస్యంగా వెలుగులోకి ఘటన



మాందాపూర్ అటవీ ప్రాంతంలో ఆదిమానవుని ఆనవాళ్లు

జగదేవ్‌పూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలంలోని మాందాపూర్ అటవీ ప్రాంతంలో ఆదిమానవుడి ఆనవాళ్లు, వారు వేసిన చిత్రాలు వెలుగుచూశాయి. మాందాపూర్ గ్రామ సమీపంలో 420 ఎకరాల్లో అటవీ ప్రాంతం విస్తరించి విశాలమైన రాతి కొండలు ఉన్నాయి. ఓ రాతి బండలపై ఆదిమానవుడు వేసిన చిత్రాలు నేటికీ చెక్కు చెదరకుండా దర్శనమిస్తున్నాయి. రాతి గుండు కింద భాగంలో మనిషిని పోలిన చిత్రం కనిపిస్తుంది. ఈ చిత్రాలు చూసేందుకు చాలామంది ఆసక్తి చూపుతున్నారు. పెద్ద గుహ దానిలో వందిమంది ఉండేవిధంగా రాతి గుండు ఉన్నది. ఈ గుండు కింద నక్సలైట్ల కాలంలో వారు దాచుకునేవారని, స్థావరం ఏర్పాటు చేసుకునే వారని గ్రామస్థులు చెబుతున్నారు.

గుప్తనిధుల కోసం తవ్వకాలు..?

ఆదిమానవుడు వేసిన చిత్రాల గుండు సమీపంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిపినట్లు తెలుస్తోంది. గుండుపై రంధ్రాలు ఉండడం వల్ల రాత్రి సమయాల్లో ఈ తవ్వకాలు జరిపినట్లు సమాచారం. నెలరోజుల క్రితం ఈ తవ్వకాలు జరిపినట్లు అనుమానాలు వ్యక్తం అవుతుండగా ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

- ఈ నెలలోనే ఎస్జీఎఫ్ క్రీడలు
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు..
- ప్రతిభ కనబరిస్తే జిల్లాస్థాయికి ఎంపిక



కబడ్డీ పోటీలో తలపడుతున్న విద్యార్థులు (ఫైల్)

ఆటాడుకుందాం.. రా..!

దౌల్తాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ నుంచే బాలబాలికలు క్రీడలపై దృష్టి సారించేందుకు ప్రభుత్వం ఏటా ఎస్జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) పోటీలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది కూడా ఇదే నెలలో నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. షెడ్యూలును రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఇటీవలే ప్రకటించింది. క్రీడా నైపుణ్యాలను పెంపొందించడం, ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభావంతులను రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక చేయడం ఈ క్రీడల ముఖ్య ఉద్దేశం.

ఎస్జీఎఫ్‌లో భాగంగా అండర్ 14-17 విభాగంలో పాఠశాల, అండర్-19 విభాగంలో ఇంటర్ విద్యార్థులకు మండల, జోనల్, జిల్లా స్థాయిల్లో విడతల వారీగా నిర్వహిస్తారు. ముందుగా అన్ని మండలాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తారు. ఇందులో ప్రతిభ చూపిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారు. అక్కడి నుంచి, రాష్ట్ర, జాతీయ స్థాయికి పంపిస్తారు. మండల వారీగా ఒక్కో క్రీడాంశంలో ఒక జట్టును ఎంపిక చేస్తారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారికి ధ్రువపత్రాలు అందిస్తారు. వీటితో విద్య, ఉద్యోగాలకు క్రీడా కోటా కింద 2శాతం రిజర్వేషన్ల సదుపాయమూ ఉంటుందని వ్యాయామ ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

ఆటలు ఇవే..

వాలీబాల్, కబడ్డీ, ఫుట్ బాల్, కోకో, తైక్వాండో, కరాటే, టేబుల్ టెన్నిస్, చదరంగం, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నారు. నిర్వహణకు ప్రభుత్వం పరంగా కొంత మేరకే సహకారం అందుతున్నప్పటికీ ఎప్పటిలాగానే దాతల సహకారం తీసుకోవాల్సి ఉంటుందని సంబంధిత వర్గాలు అభిప్రాయపడుతు న్నాయి. ఈ నెల చివరి వరకు మండల స్థాయి పోటీలను పూర్తి చేసి.. సెప్టెంబరులో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలు సాగనున్నాయి.

కార్యచరణ రూపొందిస్తున్నాం..

ఇటీవలే ఎస్జీఎఫ్ క్రీడలకు సంబంధించి కొందరు శిక్షణకు వెళాలరు. వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, సీనియర్ల సలహాలు తీసుకుని ఈ పోటీల నిర్వహణకు కార్యచరణ రూపొందిస్తున్నాం. పోటీల నిర్వహణకు దాతలు, క్రీడాభిమానులు సహకరించాలి.

- గజ్జల కనకరాజు, ఎస్జీఎఫ్ క్రీడల మండల కన్వీనర్



పులిమామిడిరాజు మాతృమూర్తి భాగమ్మకు నివాళులర్పిస్తున్న నీలం మధుముదిరాజ్, పలువురు రాజకీయ ప్రముఖులు

పులిమామిడి భాగమ్మకు ఘన నివాళి

సదాశివపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, ముదిరాజ్ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పులిమామిడిరాజు మాతృమూర్తి పులిమామిడి భాగమ్మ దశదినకర్మను బుధవారం సదాశివపేట పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ, వ్యాపార ప్రముఖులు, పలు పార్టీల ముఖ్య నాయకులు, పీఎంఆర్ యువసేన అభిమానులు, కార్యకర్తలు భాగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకుడు నీలం మధుముదిరాజ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్, ప్రముఖ వ్యాపారులు రాంరెడ్డి, కొండల్‌రావు, సుబ్బారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, మాజీ ఏఎంసీ ఛైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామాల పెద్దలు, యువ నాయకులు పులిమామిడిరాజు కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.



శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలిస్తున్న సీడీపీవో అంజమ్మ

అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలించిన సీడీపీవో

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

కోహీర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : కోహీర్ మున్సిపల్ పట్టణంలోని భీమ్‌నగర్ కాలనీలో శిథిలావస్థకు చేరిన అంగన్‌వాడీ దుస్థితిపై 'శిథిల భవనంలో అంగన్‌వాడీ' అనే కథనం 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో బుధవారం ప్రచురితమైంది. దీంతో స్పందించిన ఐసీడీఎస్ అధికారులు శిథిలావస్థకు చేరిన భవనాన్ని పరిశీలించి, ప్రైవేట్ భవనంలోకి మార్చారు. నూతన అంగన్‌వాడీ నిర్మాణ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని సీడీపీవో అంజమ్మ తెలిపారు. ఆమె వెంట సూపర్‌వైజర్ తులసి, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

అత్యాచారయత్నం కేసులో నిందితుడికి జైలు, జరిమానా

జహీరాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : బాలికపై అత్యాచారయత్నం కేసులో నిందితుడికి ఐదేళ్ల జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో జడ్జి జయంతి బుధవారం తీర్పును వెలువరించారని చిరాగ్‌పల్లి ఎస్‌ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం జహీరాబాద్ మండలంలోని మధులైతండాకు చెందిన రాథోడ్ సంజీవ్(30) 2020లో అదే తండాకు చెందిన బాలికపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. బాధితులు చిరాగ్‌పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో ఎస్‌ఐ గణేష్ పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. నిందితుడిని సంగారెడ్డి జిల్లా కోర్టులో హాజరుపర్చగా.. విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో జడ్జి జయంతి ఐదేళ్ల జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించినట్లు ఎస్‌ఐ తెలిపారు. నిందితుడికి శిక్షపడేలా కృషి చేసిన పీపీ సూర్‌రెడ్డి, విచారణ అధికారి గణేష్, ప్రస్తుత ఎస్‌ఐ రాజేందర్‌రెడ్డి, కానిస్టేబుళ్ల క్రిష్ణ, కోర్టు లైజనింగ్ అధికారి శంకర్, సత్యనారాయణను ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు.

రైతులకు న్యాయ సేవలందిస్తాం

- రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్



కౌడిపల్లి రైతువేదికలో రైతులతో మాట్లాడుతున్న సునీల్

చిన్నశంకరంపేట/చేగుంట/కౌడిపల్లి/కొల్చారం/నర్సాపూర్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : పంటలు సాగుచేసే రైతులకు న్యాయ సేవలందిస్తామని రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని రైతువేదికలో ఆయా మండలాలకు చెందిన ఏవోలు, తహసీల్దార్లకు సాగు న్యాయయాత్ర రైతు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు నాటిన నుంచి పంట చేతికొచ్చే వరకు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం న్యాయ సేవలందిస్తామన్నారు. రైతులు సమస్యలు పరిష్కరించే దశగా ప్రభుత్వం చేసిన చట్టాలను రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాలతి, ఏవో లక్ష్మీప్రవీణ్, ఏఈవోలు నాగేంద్ర, మధులిక పాల్గొన్నారు. అలాగే చేగుంట మండల కేంద్రంలోని రైతువేదికలో రైతు సాగు న్యాయయాత్ర ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ శ్రీకాంత్, ఏవో హరిప్రసాద్, సొసైటీ చైర్మన్ పరమేష్ పాల్గొన్నారు. కౌడిపల్లి మండలంలోని రైతువేదికలో రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ సాగు న్యాయయాత్ర రైతు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గున్న రాజేందర్‌రెడ్డి, భూదాన్ బోర్డు మాజీ ఛైర్మన్, లీఫ్స్ సంస్థ ప్రతినిధులు జీవన్ పాల్గొన్నారు. కొల్చారం మండలంలోని రైతువేదికలో నిర్వహించిన సాగు న్యాయ యాత్ర రైతు ముఖాముఖి కార్యక్రమానికి రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నర్సాపూర్ రైతువేదికలో సాగు న్యాయ యాత్రలో భాగంగా స్థానిక రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యుడు భూమి సునీల్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భూదాన్ బోర్డు మాజీ ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, పీఏసీఎస్ ఛైర్మన్ రాజుయాదవ్ పాల్గొన్నారు.

చిల్వర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు
- ఐదుగురికి తీవ్రగాయాలు
- సంగారెడ్డి ఆస్పత్రికి తరలిస్తుండగా ఒకరు మృతి



నుజ్జునుజ్జైన ఆటో, తీవ్రగాయాలతో ప్రయాణికులు

అల్లాదుర్గం, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామం 161వ జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని పోచయ్య(చికోడ్), ప్రవీణ్(యూసుఫ్‌పేట్), గోపాల్(పొడ్చన్‌పల్లి), అంతయ్య(ఆర్కెల) గ్రామాలతో పాటు అల్లాదుర్గం మండలం అప్పాజీపల్లి గ్రామానికి చెందిన బాలరాజ్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో జరిగిన ఓ శుభ కార్యానికి ఆటోలో వెళ్లి తిరిగి వస్తున్నారు. అల్లాదుర్గం నుంచి సంగారెడ్డికి అతివేగంగా వెళ్తున్న సంగారెడ్డి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు చిల్వర్ చౌరస్తా వద్ద ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండడంతో సంగారెడ్డి ఆస్పత్రికి తరలిస్తుండగా బాలరాజ్ అనే వ్యక్తి మృతిచెందాడు.

జాతీయ రహదారిపై గ్రామస్థుల ఆందోళన

చిల్వర్ చౌరస్తా వద్ద తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్థులు ఆందోళన చేశారు. దీంతో స్థానిక పోలీసులు ఆందోళనకారులను సముదాయించి, రోడ్డు ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ వేయిస్తామని హామీఇవ్వడంతో ఆందోళన విరమించారు.



జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న గ్రామస్థులు

ప్రమాదవశాత్తు పశువుల పాకకు నిప్పు

- రెండు గేదెలు, ఐదు దూడలు మృతి
- కాలిబూడిదైన గడ్డివాము, రూ.5 లక్షల ఆస్తి నష్టం

శివ్వంపేట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు పశువుల పాకకు నిప్పంటుకుని రెండు గేదెలు, మూడు దూడలు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పరిధి బోజ్యాతండా పంచాయతీ పరిధిలోని మాల్యాతండాలో బుధవారం చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికుల వివరాల ప్రకారం.. తండాకు చెందిన బానోత్ పాండు మంగళవారం తన పొలం వద్ద పశువుల షెడ్డులో రోజులాగే గేదెలు, దూడలను కట్టేసి ఇంటికెళ్లాడు. బుధవారం తెల్లవారుజామున 3 గంటలకు పంచాయతీ వాటర్‌మన్ వాటర్ సప్లయ్ కోసం వెళ్లగా.. మంటలు వస్తుండడాన్ని గమనించి పాండుకు చెప్పాడు. వెంటనే పాండు వెళ్లి చూడగా అప్పటికే రెండు గేదెలు, ఐదు దూడలు మృతిచెందాయి. మరో నాలుగు దూడలకు గాయాలయ్యాయి. అలాగే పశువుల షెడ్డుకు సమీపంలో ఉన్న సుమారు వెయ్యి మోపుల గడ్డివాము పూర్తిగా కాలిపోయింది. సుమారు రూ.5 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు పాండు వాపోయాడు. ఇదిలి ఉండగా మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక వాహనం వచ్చినప్పటికీ బురదగా ఉన్న మట్టి రోడ్డులో వాహనం దిగబడడంతో తిరిగి వెళ్లిపోయింది. ఘటనా స్థలాన్ని పశు వైద్యాధికారి సంధ్యారాణి, ఆర్ఐ కిషన్ పరిశీలించి పంచనామా నిర్వహించారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని బాధిత రైతు పాండు బోరున విలపించాడు. కాగా ఘటనా స్థలాన్ని చూసిన పాండు తండ్రి లక్ష్మణ్ స్పృహ కోల్పోయి పడిపోవడంతో ఆస్పత్రికి తరలించారు.



మృతిచెందిన గేదెలు, దూడలు

చేర్యాల-నంగునూరు రోడ్డు దుస్థితి మారేనా...

- అంగడిబజారు చౌరస్తా నుంచి పెద్దమ్మగడ్డ వరకు గుంతలమయం
- వాహనం ఎదురొస్తే.. మరో వాహనం నిలుపుకోవాల్సిందే
- విస్తరణకు నోచుకోక, మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం



అంబేద్కర్‌నగర్ కాలనీ మూలమలుపు వద్ద ప్రమాదకరంగా ఏర్పడిన గుంత

ప్రమాదారి

చేర్యాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : చేర్యాల పట్టణం నుంచి నంగునూరు, హుస్నాబాద్ మండలాలకు ప్రయాణించే రహదారి దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. అంగడిబజారు చౌరస్తా నుంచి పెద్దమ్మగడ్డ కాలనీ వరకు పలు ప్రదేశాల్లో బీటీ లేచి గుంతలమయమైంది. విస్తరణకు నోచుకోకపోవడంతో పాటు కనీసం మరమ్మతులు చేపట్టడంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖఅధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటడంతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని అంగడిబజారు చౌరస్తా నుంచి అంబేద్కర్‌నగర్, పెద్దమ్మగడ్డ కాలనీ మీదుగా ధూళిమిట్ట, నంగునూరు, మద్దూరు, హుస్నాబాద్ తదితర మండలాలకు ప్రయాణిస్తుంటారు. నిత్యం ఆర్టీసీ బస్సులతో పాటు ఆటోలు, ప్రైవేటు వాహనాల రాకపోకలతో ఈదారి రద్దీగా ఉంటుంది. చాన్నాళ్లక్రితం రోడ్డు నిర్మాణం చేపట్టడంతో పట్టణ పరిధిలోని అంగడిబజారు చౌరస్తా నుంచి పెద్దమ్మగడ్డ కాలనీ వరకు పలు ప్రదేశాలు, మూలమలుపుల వద్ద రోడ్డు పాడైపోయింది. బీటీ లేచి గుంతలమయవడంతో ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిల్వ ఉండి ఆయా ప్రదేశాలు చిత్తడిగా మారాయి. చీకట్లో గుంతలు కనిపించక వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు.

మంజూరు కాని నిధులు

చాన్నాళ్ల క్రితం ఆకునూరు నుంచి నంగునూరు మార్గానికి రోడ్డు విస్తరణ చేపట్టారు. ఈ క్రమంలో పట్టణ పరిధిలో స్థానిక అంగడిబజారు నుంచి విస్తరణ చేపట్టేందుకు గతంలో ప్రతిపాదించారు. కానీ పలువురి ఇండ్లు పాక్షికంగా, మరికొందరు పూర్తిగా కోల్పోతున్న పరిస్థితి నెలకొనడంతో విరమించుకున్నారు. నానాటికీ పట్టణం విస్తరిస్తుంటడంతో పాటు వాహనాల రాకపోకలు పెరిగిపోతుండటంతో దారి ఇరుకుగా మారింది. ఓ వాహనం ఎదురుగా వస్తే మరోవాహనాన్ని నిలుపుకుంటున్న దుస్థితి నెలకొంది. ఇదేదారిలో పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలు ఉండటంతో పాటు ఆయాగ్రామాల ప్రజల రాకపోకలతో ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు నిలిచిపోతూ ఇబ్బందులు పడుతున్నారు. కొద్దిరోజుల క్రితం చేర్యాల నుంచి నంగునూరు మండల శివారు నాగరాజుపల్లి వరకు రెన్యూవల్ పనుల కోసం రూ.15 లక్షల వ్యయం కానుందన్న ప్రతిపాదనలు పంపించినా.. నిధులు మంజూరుకాలేదు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్డు అతీగతీ లేకుండాపోయింది. ఇకనైనా ప్రజాప్రతినిధులు, ఆర్అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నరకప్రాయంగా ఉంది

పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా నుంచి పెద్దమ్మగడ్డ వరకు రోడ్డు భారీగా దెబ్బతిని గోతులు ఏర్పడటంతో ప్రయాణం నరకప్రాయంగా ఉంది. అంబేడ్కర్‌నగర్ మూలమలుపు వద్ద రోడ్డు కోతకు గురైంది. వాహనాలు దిగబడుతున్నాయి. మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు స్పందించి గుంతలు పూడ్చివేతకు చర్యలు తీసుకోవాలి.

- బోయిని రాజు, ఆకునూరు

ఫ్లడ్ డ్యామేజ్ కింద ప్రతిపాదలు పంపించాం

చేర్యాల-నంగునూరు వరకు దారి పొడవునా ఏర్పడిన గుంతలు పూడ్చివేత, రెన్యూవల్ పనుల కోసం కొద్దిరోజుల క్రితం రూ.15 లక్షల మంజూరు కోసం ప్రతిపాదనలు పంపించాం. ప్రస్తుతం రోడ్డు దెబ్బతిన్న క్రమంలో ఫ్లడ్ డ్యామేజ్ ద్వారా చేపట్టేందుకు ప్రతిపాదించాం. నిధులు మంజూరుకాగానే మరమ్మతులు చేస్తాం.

- నాగరాజు, ఆర్అండ్‌బీ ఏఈ

కనుల పండువగా తిరంగా ర్యాలీ



చేర్యాలలో విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు



హుస్నాబాద్‌లో జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చేర్యాల/ హుస్నాబాద్/మిరుదొడ్డి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): పలు మండలాల్లో నాయకులు, విద్యార్థులు తిరంగా ర్యాలీలు నిర్వహించారు. దేశరక్షణ, జన్మభూమి పరిరక్షణ నిమిత్తం ప్రతీ భారతీయు డు జాతీయభావ స్ఫూర్తితో మెదలాలని బీజేపీ చేర్యాల మండలాధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు అన్నారు. చేర్యాల పట్టణంలో బుధవారం తిరంగా యాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక గాంధీచౌక్ నుంచి బాలాజీ కళామందిర్ వరకు కళాశాల, పాఠశాలల విద్యార్థులు భారీ జాతీయ జెండా ప్రదర్శనతో ర్యాలీ చేపట్టారు. హుస్నాబాద్ పట్టణంలో బుధవారం హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తిరంగ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో బుధవారం విద్యార్థులు 100మీటర్ల జాతీయ జెండాను ప్రధానవీధులగుండా ర్యాలీని నిర్వహించారు. ప్రతిఒక్కరూ దేశభక్తిని కలిగిఉండాలన్నారు. పార్టీలకు అతీతంగా ర్యాలీలో పాల్గొన్నారు.

సన్నవడ్లకు బోనస్ చెల్లించని ప్రభుత్వం

● బీఆర్‌ఎస్ నియోజక వర్గ అధికార ప్రతినిధి మల్లిఖార్జున్‌రెడ్డి

హుస్నాబాద్‌రూరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సన్నరకం వరి పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. రెండు నెలలు గడిచినా రైతులకు బోనస్ డబ్బులు చెల్లించకుండా రైతులను మభ్యపెడుతోం దని బీఆర్‌ఎస్ హుస్నాబాద్ నియోజక వర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లి ఖార్జున్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. హుస్నాబాద్ ప్రాథమిక సహకార సంఘం ద్వారా 357 మంది రైతుల నుంచి దాదాపు 13615 క్వింటాళ్ల సన్న రకం ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు బోనస్ డబ్బులు చెల్లిం చడం లేదన్నారు. తమది రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. హుస్నాబాద్‌లో రైతులకు సరిపడే యూరియా అందుబాటులో లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి రైతుల ఇబ్బందులు తీర్చాలని, సన్నవడ్లకు బోనస్ రూ 500 వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



అమరులయాది చైతన్యయాత్రలో పాల్గొన్న కల్లుగీత కార్మికసంఘం నాయకులు

హక్కుల సాధనకు గీతకార్మికుల పోరాటం

చేర్యాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): అమరుల త్యాగాలస్ఫూర్తితో హక్కుల సాధనకు గీతకార్మికులు పోరాడాలని కల్లుగీత కార్మికసంఘం జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్‌కుమార్ అన్నారు. చేర్యాల పట్టణంలోని గాంధీచౌరస్తా నుంచి చుంచనకోట క్రాస్‌రోడ్డు వరకు బుధవారం అమరుల యాదిలో చైతన్య యాత్ర నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడారు. కల్లుగీత వృత్తిపై లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్నారని, కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడిదారులు తమ లాభాల కోసం గీతవృత్తిని దెబ్బతీస్తున్నారన్నారు. గీత కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తాటిచెట్టు ఎక్కుతూ గాయాలపాల వడంతో పాటు మృతిచెందిన కుటుంబా లకు ఎక్స్‌గ్రేషియో అందించాలని కోరారు. సొసైటీకి 5ఎకరాల స్థలం అందించి తాటి, ఈత, ఖర్జూర చెట్లు నాటి నీటివసతి కల్పించాలని, పెన్షన్ రూ.4వేలుకు పెంచాలన్నారు. జనగామ జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి



వైద్యురాలిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

బెజ్జంకి, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని సిద్దిపేట అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, కేజీబీవీ పాఠశాలను అడిషనల్ కలెక్టర్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను, మందుల లభ్యత వైద్య సిబ్బంది, హాజరు, పారిశుధ్య నిర్వహణ, పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార పదార్థాలను, వాటి నాణ్యత, మెనూ చార్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం వేడి ఆహారాన్ని అందించాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేలా ప్రత్యేకంగా తెలియచేయాలని పాఠశాల ఆవరణలో ఉన్న గడ్డిని చదును చేయాలని ప్రిన్సిపాల్ శ్వేతకు సూచించారు.

డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

బెజ్జంకి/చిన్నకోడూరు/మద్దూరు/చేర్యాల/తొగుట, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా పోలీసులు సూచించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదా ర్థాల రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సిద్దిపేట పోలీసు కమిషనర్ డాక్టర్ బి. అనురాధ అన్నారు. సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో 30 కేసులలోని గంజాయిని (సుమారు 21.017 గ్రాములు) బుధవారం చిన్నకోడూరు మండలం మాచాపూర్ శివారులోని ధర్మ అండ్ కంపెనీ బయో మెడికల్ వేస్టేజ్ ప్రాసెసింగ్ యూనిట్ ఇన్సులేటర్‌లో డిస్ట్రయ్ (కాల్చి వేయడం) చేశారు. ఈ సంద ర్భంగా సీపీ అనురాధ మాట్లాడారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడితే కుటుంబాలు, జీవితాలు నాశనం అవుతాయన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఎక్కడికి వెళుతున్నారో, ఏం చేస్తున్నారో కని పెట్టాలని సూచిం చారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామ్యం అయ్యేందుకు అధ్యాపకులు విద్యార్థులతో కల్సి ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు లోనుకాకూడదని చేర్యాల సీఐ ఎల్.శ్రీను అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎస్ఐ సౌజన్య అన్నారు.



ప్రాసెసింగ్ యూనిట్ ఇన్సులేటర్‌లో గంజాయి డిస్ట్రయ్‌ని పరిశీలిస్తున్న సీపీ అనురాధ

యూరియా కోసం పడిగాపులు

చిన్నకోడూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు చిన్నకోడూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా చేపట్టారు. యూరియా కోసం ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల వర్షాలు కురిసిన నేప థ్యంలో చిన్నకోడూరు మండలంలోని పలు గ్రామాల రైతులు సాగు చేసిన పంట లకు యూరియా కోసం ఉదయాన్నే పీఏసీఎస్ కార్యాలయాల వద్దకు చేరుకుంటు న్నారు. బుధవారం చిన్నకోడూరులోని అల్లీపూర్, రామంచలోని గంగాపూర్ సొసైటీ కార్యాలయాలకు యూరియా వచ్చిందని తెలిసి మండలంలోని పలు గ్రామాల రైతులు ఉదయాన్నే కార్యాలయాల వద్ద క్యూలైన్‌లో బారులు తీరారు. ఎకరా భూమి ఉన్న రైతులకు ఒక బస్తా, ఆపైన ఉన్న రైతులకు రెండు బస్తాల చొప్పున యూరియాను పంపిణీ చేశారు. కాగా యూరియా దొరకని కొంత మంది రైతులు నిరాశతో వెనుదిరిగారు.

సరిపడా యూరియాను అందించాలి

రైతులకు సరిపడా యూరియాను అందించాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా జోరుగా నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ సలీం మియాకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు.పదేళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు, షరతులు లేకుండా యూరియాను అందించిన ఏకైక ప్రభుత్వం బీఆర్‌ఎస్ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను తక్షణమే ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించక పోతే రాష్ట్రంలోని రహదారులను దిగ్బంధం చేస్తామని, రైతులు రోడ్లపైకి వచ్చేదాకా చూడవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నకోడూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

డిజిటల్ ఎడ్యుకేషన్‌తో బంగారు భవిష్యత్

సిద్దిపేట కల్చరల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) :డిజిటల్ ఎడ్యుకేషన్‌తో విద్యార్థులకు బంగారు భవిష్యత్ ఉంటుం దని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సిద్దిపేటలోని నూతన ఉన్నత పాఠశాలలో బుధ వారం ప్రాథమిక స్థాయి మండల రిసోర్స్ పర్సన్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాధికారి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారు తున్న సమాజానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలలోని ప్రాథమిక స్థాయి విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టి ఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభుత్వం పాఠ్యాంశాల్లో భాగంగా ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. సమాజ అవసరాలకు అనుగుణంగా విద్యాశాఖలో మార్పులు జరుగుతున్నాయ న్నారు. గతంలో ఆంగ్ల విద్యను చేపట్టిన విధంగానే ఇప్పుడు డిజిటల్ విద్యను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పేద విద్యార్థులకు డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మొద లైన అంశాలను పరిచయం చేయడంతో వారికి బంగారు భవిష్యత్ ఉంటుందన్నారు. ఈ విద్యా సంవత్సరం ఉపా ధ్యాయుల కృషితో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం జిల్లా వ్యాప్తంగా సుమారు 50 పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కంప్యూటర్లను అందిస్తామన్నారు.

సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలి

సిద్దిపేట రూరల్,ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న, ఇతర ఖరీఫ్ పంటల సాగులో సమగ్ర సస్యరక్షణ చర్యలు పాటించాలని సీఐపీఎంపీ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి సునీత రైతులకు, డీలర్లకు సూచించారు. మంగళ వారం సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు రైతువేదికలో కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రంలో రైతులకు, పురుగులత మందుల డీలర్లుకు శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయంలో పంట మార్పిడి, ఎర పంటలు, మిత్ర పురుగులు, విత్తన శుద్ధి ఉపయోగాల గురించి వివరించారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు పాటించవల్సిన సమగ్ర సస్యరక్షణ చర్యలు, పురుగుల మందుల వాడకంలోతీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు వెల్లడించారు.

కార్పొరేట్స్ దిష్టిబొమ్మ దహనం



కార్పొరేట్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు

మిరుదొడ్డి/ చేర్యాల, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): భారతదేశ సంపదను కొల్ల గొడుతున్న బడా కార్పొరేట్స్ ఇండియా విడిచిపెట్టాలని డిమాండ్ చేస్తూ బుధ వారం చేర్యాలలో తెలంగాణ రైతుసంఘం, వ్యవసాయ కార్మికసంఘం, సీఐ టీయూ, వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్పొరేట్స్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈసందర్భంగా స్థానిక పాతబస్టాండువద్ద జనగామ-సిద్దిపేట జాతీయ రహ దారిపై ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయా సంఘాల నాయకులు కొంగరి వెంకట్‌మావో, శెట్టిపల్లి సత్తిరెడ్డి మాట్లాడుతూ కేంద్రప్ర భుత్వం బడా కార్పొరేట్ వ్యాపారులకు దేశసంపద కట్టబెడుతూ పేదలను దోచుకుంటుందన్నారు. నల్లచట్టాలను అమలుచేసి రైతుల భూములు లాక్కునే ప్రయత్నం చేయడం తగదన్నారు. విద్యుత్, ఎల్ఐసీ, రైల్వే,బ్యాంకింగ్, విమాన, రక్షణ రంగాలను ప్రైవేటుపరం చేయాలన్న కుట్రలకు పాల్పడుతు న్నందున కార్పొరేట్ క్విట్ఇండియా కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. .

రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఆరుగురు విద్యార్థులు

చిన్నకోడూరు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) :రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు చిన్నకోడూరు మండలం రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రామిని భాస్కర్ తెలిపారు. జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న వర్గల్ మండలం నెంటూరులో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో అన్వేష్, అవినాష్, చరణ్, బాలికల విభాగంలో బ్లెస్సీ, శృతి, ప్రీతిలు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు.

సిర్పూర్ నుంచి సీఎం ఇంటి వరకు పాదయాత్ర

ములుగు, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గత 50ఏళ్ల నుంచి వ్యవసాయం చేసు కుంటున్న మా భూమి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కుంటుందని, మా భూములు మాకే చెందాలని నినాదిస్తూ ఆదిలాబాద్ జిల్లా, సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలం, దిందా గ్రామ ప్రజలు ఈ నెల 6వ తేదీ నుంచి దిందా గ్రామం నుంచి ముఖ్యమంత్రి ఇంటి వరకు పాదయాత్ర చేపట్టారు. నేటి వరకు సుమారుగా 375 కిలోమీటర్లు నడుచుకుంటూ ములుగు మండలం చేరుకోగా వారికి గజ్వేల్ బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వంటేరు ప్రతాప్‌రెడ్డి బుధవారం వంటిమామిడి వద్ద వారిని కలుసుకొని సంఘీభా వాన్ని తెలిపారు. అబద్ధపు పునాదులపై అధికారంలోకివచ్చిన కాంగ్రెస్ పేద ప్రజల భూములను గుంజుకోవడం దుర్మార్గమన్నారు. ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రితో కలిసి రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

జెండా దిమ్మె కూల్చివేత



కూల్చివేసిన అనంతరం తేలిన ఇనుప చువ్వలు

గజ్వేల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గజ్వేల్ పట్టణం లోని ఐఓసీ చౌరస్తాలో ఏర్పాటు చేయతలచిన భగత్ సింగ్ విగ్రహ దిమ్మెను గుర్తు తెలియని వ్యక్తులు కూల్చివేశారు. మంగళవారం అర్ధరాత్రి వరకు ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి సంబంధించిన దిమ్మె బుధ వారం ఉదయానికి లేకపోవడం ఇనుపచువ్వలు మాత్రమే ఉండడంతో ఒక్కసారిగా విగ్రహం ఏర్పాటు చేయదలచిన ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంతి ఉద్యోగ, ఉపాధ్యాయ, యువజన వర్గాల్లో కలకలం రేగింది. ఈ విషయమై ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికగా చర్చలు సాగాయి. ఈ క్రమంలోనే పలువురు విగ్రహ దిమ్మెను కూల్చివేయడాన్ని తీవ్రంగా తప్పుబ ట్టారు. కాగా ఈ విగ్రహ ఏర్పాటు విషయంలోనూ దిమ్మెను మున్సిపల్ అధికా రులు కూల్చివేశారు. అనంతరం యువజన సంఘాల నాయకులు రమణాకర్ కోర్టుకు వెళ్లగా, కోర్టు స్టేటస్‌కో విధించింది. అర్ధరాత్రి షహీద్ భగత్‌సింగ్ విగ్రహ ఏర్పాటుకు సంబంధించిన గద్దెను కూల్చడాన్ని టీపీటీఎఫ్ మాజీ అధ్యక్షుడు ఏ. రాంచంద్రం తీవ్రంగా ఖండించారు. గద్దెను కూల్చిన చోట ప్రజా సంఘాల నాయకులతో కలసి నిరసన తెలిపారు.

'నవోదయ' దరఖాస్తు పొడగింపు

వర్గల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : వర్గల్ కేంద్రంలోని కేంద్ర మానవ వనరుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నటువంటి జవహర్ నవోదయ విద్యాలయం 2026-2027 విద్యా సంవత్సరానికై 6వ తరగతి ప్రవేశానికై దరఖాస్తు గడువున ఈ నెల 27వ తేదీ వరకు విద్యార్థులు, తల్లిదండ్రుల సౌలభ్యం కోసం పరిపానా కారణాల రీత్యా పొడగించినట్లు నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ డి. రాజేందర్ బుధవారం తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రభుత్వం గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థులై ఉండాలని తెలిపారు. పూర్తి వివరాలకు నవోదయ విద్యాలయం వెబ్‌సైట్‌లో చూడగలరని తెలిపారు.

ఎంపీని కలిసిన బీజేపీ నాయకులు

వర్గల్/రాయపోల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): సూరంపల్లి నుంచి నాచారం వరకు రాయపోల్ మండలం మీదుగా వెళ్తున్న రోడ్డు పూర్తిగా ధ్వంసం అయి రాకపోకలకు ఇబ్బం దిగా మారింది. ఈ రోడ్డును పూర్తిగా మరమ్మతులు చేయ డంతోపాటు డబుల్ రోడ్డుగా మార్చాలని బుధవారం మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేశారు. స్పందించిన మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆర్అండ్‌బీ డీఈతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే పనులు ప్రారంభించి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్గల్ నవోదయ విద్యాలయంలో పార్టీ శ్రేణుల కోరిక మేరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు. వర్గల్ మండల పార్టీ అధ్యక్షులు బుధ వారం హైదరాబాద్ బీజేపీ రాష్ట్ర కార్యలయంలో బోల్లిపల్లి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల పార్టీ శ్రేణులతో కలిసి ఎంపీని కలవడమైంది. గతంలో నవోదయ విద్యాలయంలో సీసీ రోడ్డు కోసం వినతి పత్రం ఇవ్వడంతో అందుకు గాను రూ. 13 లక్షల రూపాయల ఇస్టిమేషన్ ప్రకారం నిధులు మంజూరు చేస్తానని ఎంపీ తెలిపినట్లు తెలిపారు.

అహిల్యాబాయి వర్ధంతి

గజ్వేల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): గజ్వేల్ పట్టణంలో సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో లోకమాత అహిల్యాబాయి హోల్కర్ 230వ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. సామాజిక సమరసతా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరేశ్‌బాబు ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నరేశ్‌బాబు మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి విగ్రహాన్ని గజ్వేల్ పట్టణంలో గత సంవత్సరం ఏర్పాటు చేశామని, సామాన్య కుటుంబంలో పుట్టిన ఆమే స్వయం ప్రతిభతో ఇండోర్ మహారాణిగా ఎదిగారన్నారు.

సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలి

● అభినందించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

సిద్దిపేట ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి): ప్రశాంత్‌నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులను బుధవారం రాత్రి సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అభి నందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లా డుతూ సమాజ శ్రేయస్సుకు కలసి కట్టుగా కృషి చేయాలని, రెడ్డి సంఘం ఆదర్శంగా నిలవాలని చెప్పారు.

ప్రభుత్వం పాఠశాలను సద్వినియోగం చేసుకోవాలి

● రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

దుబ్బాక, ఆగస్టు13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం పాఠశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవడంతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైనా విద్యను అందించాలని రాష్ట్ర ఎస్సీఎస్టీ కమీషన్ చైర్మ న్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలం చిట్టాపూర్‌లో ప్రీప్రైమరీ పాఠశాలను ప్రారంభించారు. గ్రామస్థుల సహకా రంతో అందిస్తున్న స్పోర్ట్స్‌యూనిఫారంను అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ అంజయ్య, మాజీ సర్పంచు రాజయ్య, నాయకులు కుమార్, రాజమ ల్లయ్య తదితరులున్నారు.

వాన.. వరద

(5వ పేజీ తరువాయి)

మండలంలోని పలు గ్రామాల్లో సమస్యలు తలెత్తడంతో బుధవారం ఆమె ఆ ప్రాంతాలను సందర్శించారు. చిన్నకోడూరులోని బ్రాహ్మణుల చెరువు మత్తడి దుంకుతుంది. లో లెవెల్ వంతెనపై నుంచి నీరు ప్రవహి స్తుండటంతో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటి ఉధృతి పెరిగితే రాకపోకలు నిలిపివేయాలని సూచించారు. పెద్దకోడూరు శివారులోని రైల్వే బ్రిడ్జి (అండర్‌పాస్) కింద నీట మునిగిన ప్రాంతాన్ని పరిశీలించి, నీరు పూర్తిగా వెళ్లే వరకు రాకపోకలు నిలిపివేయాలన్నారు. బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా రోడ్డు వేయాలని రైల్వే అధికారులను ఆదేశిం చారు. శనిగరం చెరువు బ్యాక్ వాటర్‌తో ముంపునకు గురవుతున్న చెర్ల అంకిరెడ్డిపల్లిలోని నివాసాలను కలెక్టర్ పరిశీలించారు. వర్షాకాలంలో బ్యాక్ వాటర్ వల్ల నివాసాలు ముంపునకు గురవుతున్నాయని, పాములు, విషపురుగులు ఇళ్లలోకి వస్తున్నాయని గ్రామస్థులు కలెక్టర్ వివరించారు. బాధిత కుటుంబాలకు సురక్షిత ప్రాంతంలో 25 ఇంటి స్థలాలను కేటా యించి, ఇందిరమ్మ పథకంలో ఇళ్లు ఇవ్వాలని గ్రామస్థులు కోరారు. సమ స్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చేర్యాల మండలం ముస్త్యాలలో కలెక్టర్ పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు మోడల్‌స్కూల్‌ను తనిఖీ చేశారు.నిండిన సింగరాయ ప్రాజెక్టుకోహెడ మండలం సింగరాయ ప్రాజెక్టు జలకళను సంతరించుకున్నది. మోయతుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండ డంతో భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. శనిగరం ప్రాజెక్టుకూ భారీ వరద చేరుకుంటుంది. నిండిన సింగరాయ ప్రాజెక్టుతో 8 గ్రామాలకు సాగు నీరు అందుతుంది. తంగళ్లపల్లి గ్రామస్థులు గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోహెడ మండలం నాగసముద్రాల గ్రామ పరిధి లోని చెరువు మత్తడి దుంకుతుంది. కోహెడ - కరీంనగర్ ప్రధాన రహదా రిపై ఉన్న రేణుకా ఎల్లమ్మ వాగు పొంగి పొర్లుతుంది. మంగళవారం రాత్రి కురుస్తున్న వర్షానికి బుధవారం బ్రిడ్జిపై నుంచి వాగు ప్రవహిస్తుంది. దెబ్బతిన్న పంటలుభారీ వర్షాలు కురుస్తున్నందున వివిధ శాఖల అధికా రులు అప్రమత్తంగా ఉండాలని నంగునూరు తహసీల్దార్ సరిత సూచించారు. మోయాతుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ఎంపీడీవో లక్ష్మణప్పతో కలిసి ఖాత, ఘనాపూర్, అక్కెనపల్లి గ్రామాల్లో పర్యటించి పలు సూచనలు చేశారు. వెంకటాపూర్, నర్మెట్ట, తదితర గ్రామాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు.



బెజ్జంకి మండల కేంద్రానికి, బెజ్జంకి క్రాసింగ్ రహదారి నుండి వెళ్లే ప్రధాన రహదారి ఈదులవాగు వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరు

వ్యక్తి అదృశ్యం



ముచ్చర్ల కనకరాజు(ఫైల్)

వర్గల్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవెల్లి గ్రామానికి చెందిన ముచ్చర్ల కనకరాజు (30) అదృశ్యమయ్యాడు. వర్గల్ మండలం సింగాయి పల్లి సుమతి సీడ్స్ పరిశ్రమలో ఉద్యోగం చేస్తుంటాడు. ఈ నెల 12వ తేదీ మంగళవారం పరిశ్రమకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లిన వ్యక్తి సాయంత్రం వరకు తిరిగి రాలేదు. చుట్టు ప్రక్కల గ్రామాలు, బంధువుల వద్ద కూడా ఆచూకీ లభించలేదు. దీంతో అతడి భార్య ముచ్చర్ల రజిత బుధ వారం గౌరారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

ఎఐఎస్ఎఫ్ 90వ అవిర్భావ దినోత్సవ వేడుకలు

హుస్నాబాద్, ఆగస్టు 13 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగ సమస్యల పరిష్కారా నికి సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్య దర్శి వేల్పుల ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన హుస్నా బాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డిల అమరుల భవనంలో జరిగిన ఎఐఎస్ ఎఫ్ 90వ అవిర్భావ దినోత్సవ వేడుకల్లో మాట్లాడారు.